




మలేరియా నివారణపై అవగాహన

నెల్లూరు :మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా ఈ నెల 30వ తేది వరకు జిల్లా అంతటా అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం. పెంచలయ్య, జిల్లా మలేరియా నివారణాధికారి ఈ హుస్సేనమ్మ పేర్కొన్నారు. శనివారం మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య , జిల్లా మలేరియా అధికారిణి ఈ. హుసేనమ్మ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలినీ నిర్వహించారు. మలేరియా అధికారిణి హుసేనమ్మ మాట్లాడుతూ " లక్ష్యానికి చేరువులో మలేరియా రహిత సమాజం" అనే నినాదం తో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలలో అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలలో వున్న నీటి గుంటలను పూడ్చాలని, దోమలు గ్రుడ్లు పెట్ట కుండా నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా ప్రజలందరూ తప్పనిసరిగా దోమ తెరలు వాడాలని, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



ఎగ్జిట్ పోల్స్ హడావుడి..

- ఎవరి లెక్కలు వారివే
- భారీగా బెట్టింగ్‌ల జోరు
- నగరానికి చేరుకుంటున్న అభ్యర్థులు
- కౌంటింగ్ ఏజెంట్లకు వల


సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు మరో రెండు రోజులు మాత్రమే మిగిలింది. శనివారం సాయంత్రం 6.30 గంటల తర్వాత ఎగ్జిట్ పోల్‌పేరుతో అనేక రకాల సర్వేలు వెలువడ్డాయి. ఇందులో ఏ మేరకు నిజముందో చూడాలి. ఇవి చూసిన తరువాత బెట్టింగ్‌లు మరింత ఎక్కువయ్యాయి. టిడిపి వైపే ఎక్కువ మంది పందేలు కాస్తున్నారు. ఒక్క రూపాయికి ఒకటన్నర ఇవ్వడానికి టిడిపి సానుభూతి పరులు సిద్ధమవుతున్నారు.మరోవైపు అధికారులు కౌంటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. కౌంటింగ్ ఏజెంట్లను కొనుగోలు చేయడానికి టిడిపి, వైసిపి అభ్యర్థులు ముందుకు వెళుతున్నారు. ఎగ్జిట్ పోల్ వచ్చిన తరువాత లెక్కలు మారుతున్నాయి. ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలు ఫలితాలపై వచ్చిన ఎగ్జిట్ పోల్స్ ఉత్కంఠ రేపుతున్నాయి.ఎవరికి అనుకూలమైన సర్వేలు వారు ఇచ్చుకుంటున్నారు. టిడిపి, వైసిపి అనుబంధ సంస్థలు ఆపార్టీలకు మద్దతు తెలుపుకుంటున్నాయి. సర్వే సంస్థలు అటు ఇటు సర్వేలు ఇవ్వడంతో మళ్లీ పందేలు జోరు పెరిగింది. గత నెల 13 జరిగిన ఎన్నికల్లో జిల్లాలో సుమారు 80 శాతం పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు 115 మంది, పార్లమెంట్‌కు 14 మంది పోటీ చేశారు. మొత్తం 129 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. టిడిపి, వైసిపి, ఇండియా బ్లాక్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రియదర్శిని కాలేజీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం 14 టేబుళ్లలో 14-24 రౌండ్లల్లో లెక్కింపు జరుగుతోంది.

కౌంటింగ్‌పై ఉత్కంఠ

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్‌పై ఉత్కంఠ నెలకొంది. ఇరుపార్టీలు గెలుపుపై ధీమాగా ఉన్నాయి. పోస్టల్ బ్యాలెట్, కౌంటింగ్ ప్రక్రియలో ఇబ్బందులు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పోస్టల్ బ్యాలెట్ విషయంలో కేంద్రాల వద్ద పిఒలు సీల్ వేయడంతోపాటు సంతకం చేయాల్సి ఉంటుంది. కొందరు అధికారులు దీనిని పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాపితంగా సుమారు 25వేల మంది పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకున్నారు. ఇందులో ఎక్కువ మంది ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశారనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికారుల సంతకం, సీల్ లేకపోతే ఆ ఓటు చెల్లదని వైసిపి నేతలు అంటుంటున్నారు. ఇవి లేకపోయినా చెల్లుతుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కౌంటింగ్ సెంటర్‌లో వివాదం చేయాలని వైసిపి నేతలు, దానిని అడ్డుకోవాలని టిడిపి నేతలు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో కౌంటింగ్ ఏజెంట్లకు వివాదం పెట్టుకునేలా కనిపిస్తోంది. అందు కోసం రెండు పార్టీలు పెద్దఎత్తున కసరత్తులు చేస్తున్నారు. ప్రతి అభ్యర్థికీ ఒక ఏజెంట్‌ను ఇస్తారు. వీరితోపాటు ఇండిపెండెంట్, ఇతర పార్టీ అభ్యర్థుల ఏజెంట్లకు ఎర వేసినట్లు తెలుస్తోంది.3వ తేదీ సాయంత్రం వరకు ఏజెంట్లకు పాస్‌లు ఇవ్వడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. కందుకూరులో 22, కావలిలో 13, ఆత్మకూరులో 13,నెల్లూరు సిటీలో 15, సర్వేపల్లిలో 13, ఉద యగిరిలో 15, కోవూరులో 13 మంది అభ్యర్థులు న్నారు. టిడిపి, వైసిపి, ఇండియా బ్లాక్ అభ్యర్థులు 24 మందిని పక్కన పట్టినా సుమారు 125 మంది ఇండిపెండెంట్, ఇతర పార్టీల అభ్యర్థులున్నారు. వీరి కౌంటింగ్ ఏజెంట్ల పాస్‌లు కూడా ఇరుపార్టీలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.తమకు మద్దతు పలికే వారికోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం భారీగా కొనుగోలు చేసినట్లు సమాచారం.



నగరానికి చేరుకుంటున్న అభ్యర్థులు..

ఎన్నికలో భాగంగా సుమారు రెండు నెలలపాటు ఎండల్లో తిరిగి, ప్రచారం చేసిన అభ్యర్థులు గత నెల 13 తరువాత విదేశాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారు. అక్కడ విశ్రాంతి తీసుకున్న తరువాత శనివారం నుంచి అభ్యర్థులు నగరానికి చేరుకుంటున్నారు. కౌంటింగ్‌కు అవ సరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంపి అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విజయ సాయిరెడ్డిలతోపాటు ఎంఎల్‌ఎ అభ్యర్థులు ఇప్పుడిప్పుడే వస్తున్నట్లు తెలుస్తోంది.

కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల ఫలితాల వెల్లడి కోసం నిర్వహిస్తున్న ఓట్ల లెక్కింపు ప్రకియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేసినట్లు ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. శనివారం స్థానిక కనపర్తిపాడు ప్రాంతంలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజ్ చుట్టు ప్రక్కల భద్రతా ఏర్పాట్లను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రం, బారికేడ్ల ఏర్పాట్లు, కనుపర్తిపాడు జడ్‌పి హైస్కూల్ నందు పార్టీ అభ్యర్థులు, నాయకుల పార్కింగ్ ప్రాంతాలను స్వయంగా ఆయన సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రశాంతవాతావరణంలో కౌంటింగ్ జరిగేలా మూడంచెల భద్రతతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కౌంటింగ్ సెంటర్ వద్ద పోలీస్ యాక్టు 30 , 144 సెక్షన్లు అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా తిరుగరాదన్నారు. కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ పరిధిలో ప్రజలు గుంపులు గుంపులుగా ఉండటం గానీ, సమావేశాలు గానీ నిర్వహించారాదని హెచ్చరించారు. ఎన్నికల్లో ఆయా నియోజ కవర్గాలకు పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల నియమావళి ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందని, కౌంటింగ్ కేంద్రాల వద్దకు వచ్చే అభ్యర్థులు, ఏజెంట్ల యొక్క వాహనాలను జిల్లా అధికారులు నిర్ధారించబడిన స్థలం యందు మాత్రమే పార్కింగ్ చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, ఏజెంట్లు ఇతర అభ్యర్థులు, ఏజెంట్లతో ఎలాంటి వాగ్వివాదాలకు దిగారాదు. ఏవైనా సందేహాలు వుంటే సంబంధిత ఆర్‌ఓతో సంప్రదించి నివత్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఏజెంట్స్ తప్పని సరిగా జారీ చేసిన ఐడి కార్డు, అధార్ తీసుకు రావాల్సి ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలోనికి కేవలం తెల్ల కాగితం, బాల్ పెన్ మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కౌంటింగ్ కేంద్రంలోనికిమొబైల్, ఇంక్ పెన్, వాటర్ బాటిల్, అగ్గిపెట్టె వంటివి ఏజెంట్స్ తీసుకెళ్ల కూడదన్నారు. ఎన్నిక ఫలితాలు వెలువడిన తరువాత గెలుపొందిన అభ్యర్థి వారి మద్ద తుదారులు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, డప్పులు వాయించడం, బాణా సంచా పేల్చడం వంటివి పూర్తిగా నిషేదించిన విషయం అందరు గమనించి పోలీసు యంత్రాంగానికి సహకరించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాన్ని "రెడ్ జోన్"గా గుర్తించినందున కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎవరూ డ్రోన్‌లను ఎగురవే యకూడదన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.పోలీస్ వారు విధించిన ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



విద్యుత్ సరఫరాపై ఆరా

ప్రజాశక్తి-నెల్లూరు

కనపర్తిపాడు ప్రాంతంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ ,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు శనివారం సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని అన్ని స్ట్రాంగ్ రూమ్స్ కు , కౌంటింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుందన్నారు.



ఏపిఎస్‌పిడిసిఎల్ అన్ని జిల్లాలలో కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు షిఫ్ట్ లలో మా సిబ్బంది డ్యూటీ చేస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్పొరేట్ ఆఫీస్ గంగాధర్ రెడ్డి ,నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్,భాను నాయక్ ,అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ముగిసిన జెవివి వేసవి శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యార్థుల్లో మానసిక వికాసం కోసం, వినోదం కోసం, విజ్ఞానం కోసం, సజనాత్మకత వెలికి తీసే క్రమంలో జెవివి సమ్మర్ కాంప్ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని జనవిజ్ఞాన వేదిక నాయకులు పేర్కొన్నారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్రజలు యాంత్రిక జీవన విధానాలకు అలవాటు పడిపోతున్నారని, ఆ క్రమంలో తమ పిల్లలకు కేవలం మార్కులు, ర్యాంకులకు పరిమితం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు బాల్యదశలో ఆనందాన్ని కోల్పోతున్నారన్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ల వినియోగం చిన్నతనం నుంచే అలవాటు కావడంతో విద్యార్థులు కుటుంబ సంబంధాలకు దూరం అవుతున్నారన్నారు. జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులల్లో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంతోపాటు , విద్యార్థులు బాల్యంలో ఏమి కోల్పోయి తమ బంగారు భవిష్యత్తును దూరం చేసుకుంటున్నారో తల్లిదండ్రులకు వివరించామన్నారు. జనవిజ్ఞానవేదిక నిర్వహించిన సమ్మర్ క్యాంప్ కోలాహలం, ఉత్సాహం, వినోదాల నడుమ ముగిసింది. జెవివి నాయకులు డాక్టర్ శ్రీనునాయక్, సమతా విజయమ్మ, విద్యాచరణ్, విజయ్ కుమార్, మాదాల రాము, మోహన్ రెడ్డి, పార్వతీశం, సుబ్రహ్మణ్యం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు , మిద్దేతోట మహిళలు, జనవిజ్ఞానవేదిక నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు పురస్కారాలు : కంచర్ల

ప్రజాశక్తి-కందుకూరు

ఆర్థికంగా ధనవంతులు కాకపోయినా సంపన్నమైన సేవా గుణం కలిగిన ముగ్గురు వ్యక్తులకు గౌరవ డాక్టరేట్ లభించడం హర్షదాయకమని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలో సామాజిక సేవా విభాగంలో చక్కా వెంకట కేశవరావు, రవ్వా శ్రీనివాసులు, వల్లూరి కోటేశ్వరరావు, గౌరవ డాక్టరేట్లు తీసుకున్న సందర్భంగా ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఆధ్వర్యంలో వీరిని ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో సభా కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ కందుకూరు ప్రాంతంలో ఏ రంగంలోనైనా గుర్తింపు తెచ్చుకున్న వారికి ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల వారిని ఘనంగా సన్మానించుకునే సంప్రదా యం ఉందనాన్రు. సమాజంలో సేవ చేసే వారికి ఎప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. అలాంటి సేవ చేశారు కాబట్టి చక్కా వెంకట కేశవరావు, రావ్వా శ్రీనివాసులకు, వల్లూరి కోటేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్లు లభించాయని అన్నారు. చదువుతోపాటు సేవ కూడా ఎంతో ముఖ్యమని డాక్టర్ రామయ్య కళాశాల విద్యార్థులకు సూచించారు. డాక్టర్ తన్నీరు మల్లి కార్జునరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజంలో సేవా మార్గంలో నడవాలని అన్నారు. అప్పుడే సమాజానికి మంచి జరుగుతుందనాన్రు.



ప్రకాశం సత్కరం పొందిన డాక్టరేట్ పొందిన కందుకూరు వాసులు

గ్రామీణ విద్యార్థుల భవితకు భరోసా

విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రావులకొల్లు వెంకటేశ్వర్లు మాట్లా డుతూ సమాజంలో గుర్తింపు తెచ్చుకోవడం అంటే దాని వెనక ఎంతో శ్రమ, నిస్వార్థ సేవ ఉంటుందని అన్నారు. ఆ కోవకు చెందిన వారి కేశవ, శ్రీను, కోటేశ్వరరావు అన్నారు. విద్యార్థులు కూడా తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. మారుమూల ప్రాంతంలో డాక్టర్ కంచర్ల రామయ్య ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు చేశారన్నారు. ప్రకాశం కళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది విదేశాల్లో మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. మంచి అభినందన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న కరస్పాండెంట్ కంచర్ల రామయ్యను అభినందించారు.

'మాలకొండ'లో భక్తుల రద్దీ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం ఒక్క రోజే రూ. 1244761 ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వాహణాధికారి కె. బి.శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామివారికి ఆలయ అర్చకులు మాగంటి గౌరీ శంకర్,పవని రఘురామరాజు విక్కిరాల నరసింహచార్యులు స్వామి వారిని పూలతో అలంకరణచేసి తెల్లవారు జామున వివిధ పూజలు చేశారు. స్వామిని దర్శించుకున్న భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు ప్రతీ శనివారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలో జరిగే దర్శనానికి పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలనుండి భక్తులు వచ్చి ఉపవాసాలతో పూజలు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.బి.శ్రీనివాసరావు తెలిపారు.

ఇంటూరి, కోటపూటి పూజలు

లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు ఆయన వెంట కందుకూరు టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు నాగేశ్వం రావు ఉన్నారు. అదేవిధంగా తెలుగుదేశం నాయకులు కోటపాటి జనార్ధన్ ఆలయాన్ని దర్శించారు. వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

నెల్లూరు నగరంలో సరికొత్త ట్రిఎమ్‌ఎఫ్ షోరూమ్ అండ్ వర్క్ షాప్ ప్రారంభించారు. శనివారం నగరంలోని జి ఎన్ టి రోడ్డు, వెంకటరెడ్డి నగర్ వద్ద ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రిఎమ్‌ఎఫ్ సబ్ సర్కిల్ హెడ్ గౌతమ్ మోడీ, ట్రిఎంఎఫ్ ఏరియా సేల్స్ మేనేజర్ శ్రీ రాజు కన్నన్ షో రూమ్‌ని ప్రారంభిం చారు. వర్క్ షాప్ ని ట్రియంఫ్ రీజనల్ మేనేజర్ సర్వీస్ నీరజ్ తివారి, ట్రియంఫ్ ఏరియా సర్వీస్ మేనేజర్ శ్రీ ప్రభు ప్రారంభించారు. వరుణ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వరుణ్ దేవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్వేషాలు రగిలిస్తే ఖబడ్దార్..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు


ఓట్ల లెక్కింపు ప్రక్రియ నేపథ్యంలో విద్వేషాలు రగిలించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జంపాని కుమార్ హెచ్చరించారు. నాల్గవ తేదీ ఓట్ల కౌంటింగ్ ప్రక్రియ నేపథ్యంలో ఎస్‌పి ఆరీఫ్ హాఫిజ్, నెల్లూరు రూరల్ డిఎస్‌పి ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులను, ప్రజలను అప్రమత్తం చేసేందుకు కోసం శనివారం ఎస్ఐ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా జంపాని కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఈ నెల 4వ తేదీ వరకు అమలులో ఉంటుందన్నారు. ఇతర రాజకీయ పార్టీల వారి మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించడం కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని తెలిపారు. కోడ్ అమల్లోని నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను తప్పకుండా పాటించాలని సూచించారు. శాంతిభద్రతలను కాపాడే విషయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని సూచించారు. అంతేకాకుండా సోషల్ మీడియా లేదా వాట్సాప్‌లలో విద్వేషాలు రెచ్చగొట్టే ఎటువంటి సందేశాలు, ఫొటోలు పోస్టు చేయకూడదని తెలిపారు. చేస్తే గ్రూప్ అడ్మిన్స్ బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా సోషల్ మీడియా, వాట్సాప్‌లలో ఎగ్జిట్ పోల్స్ అనంతరం విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదన్నారు. ఈ విషయంలో కూడా అడ్మిన్స్‌నే బాధ్యులను చేస్తామని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే వారు ఎవరైనా చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



పరిశుభ్రమైన జలంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : పరిశుభ్రమైన జలంతోనే ప్రజారోగ్యం సాధ్యమని గ్రామపంచాయతీ విస్తరణాధికారి సుమంత్, సచివాలయ సిబ్బంది చేజర్ల అశోక్ కుమార్, సిహెచ్ కొండారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండసముద్రం గ్రామ సర్పంచ్ మన్నంవెంగమ్మ, పంచాయతీ కార్యదర్శి కె.కుమార్ సూచనలతో గ్రామంలోని ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకును సిబ్బంది శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో ట్యాంకు మొత్తం శుభ్రపరిచి పరిశుభ్రమైన తాగునీటిని గ్రామస్తులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకుతో పాటు గ్రామస్తులు అధికంగా వినియోగించే మంచినీటి బావిలో కూడా క్లోరినేషన్ చేశారు. పంచాయతీ ద్వారా సరఫరా అయ్యే నీటి వినియోగం వల్ల గ్రామస్తులు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఓహెచ్‌ఎస్‌ఆర్ వాల్వ్ ఆపరేటర్ ఘట్టమనేని శ్రీనివాసులు, పరుచూరి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఊపుతగ్గని పందేల జోరు



ప్రజాశక్తి-కందుకూరు

ఓట్లు లెక్కింపుకు సమయం అతి దగ్గరకు చేరుకోవడంతో పందాల జోరు పెరిగింది. కందుకూరు శాసనసభ నియోజకవర్గంలోని ఏ ఊర్లో చూసిన ఇప్పటికీ గెలుపు ఓటములపై పందేలే మాటలే వినిపిస్తున్నాయి. ప్రధాన పార్టీల శ్రేణులు తమ పార్టీ గెలుస్తుంది అంటే తమ పార్టీ నే గెలిచి తీరుతుందని పందాలు కడుతున్నారు. ఈ పందేలలలో రెండు రకాలు నియోజకవర్గం లో ఏ పార్టీ అభ్యర్థి గెలుపు గుర్రం ఎక్కుతాడనేది ఒక రకం పందెం అయితే రాష్ట్ర స్థాయిలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది అనేది మరో రకం పందెం.. మళ్లీ జగన్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని వైసిపికి చెందిన వారు పందెపు సవాళ్లు విసు రుతుంటే కాదు.. కాదు టిడిపి అధికార పగ్గాలు చేజిక్కించుకుంటుందని సైకిల్ రాయుళ్ల ప్రతి సవాళ్లు విసురుతున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు తథ్యమని టిడిపి కార్యకర్తలు సవాళ్లకు సై అంటుంటే బుర్ర మధుసూదన్ యాదవ్ గెలుపు గుర్రం ఎక్కి తీరుతారని వైసీపీ శ్రేణుల నుంచి సవాళ్లు, పందాలు కాస్తున్నారు. వైసిపితో పోలిస్తే టిడిపి రాయుళ్ళ పందేలకు ఎక్కువగా సై అంటున్నారు. ఒక రూపాయికి ఒకటిన్నర కాస్తామంటూ సైకిల్ రాయుళ్ల ఊపులో ఉన్నారు. ఒంగోలు నగరానికి చెందిన కొందరు సైకిల్ రాయుళ్లు కూడా ఈ నియోజకవర్గ లోని కరేడు వంటి చోట్ల పందాలకు దిగుతున్నారు.. ఎవరు ఓడిన మరెవరు గెలిచినా దళారులకు పోయేది ఏమీ లేదు. ఏ వైపు వారు గెలిచిన పైసా ఖర్చు లేకుండా తమకు కమిషన్ వస్తుందని ఆశతో దళారులే పందాలను విపరీతంగా ప్రోత్సహిస్తున్నారు. అక్కడ పార్టీ 50 లక్షల రూపాయలు పందెం కాయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇక్కడ పార్టీ 40 లక్షలు పందెం కాయడానికి రెడీగా ఉందంటూ దళారులు రెచ్చగొడుతున్నారు. అసలు విషయం ఏమిటంటే దళారులు ఎంతగా ప్రోత్సహి స్తున్నప్పటికీ అధిక శాతం పందాలు మాటలకే పరిమితమవుతున్నాయి. చివరి వరకు రంగంలోకి డబ్బులు తెచ్చి పందేలు కట్టే వారి సంఖ్య స్వల్పంగానే కనిపిస్తుంది. ఇలా నియోజకవర్గంలో గానీ అటు రాష్ట్రస్థాయిలో గానీ గెలుపు ఓటముల స్పష్టంగా లేవని విశ్లేషణలో అంచనాలు వేస్తుండటంతో పందాలు కాసేవారు వెన కాడుతున్నారు. కందుకూరు నియోజకవర్గంలోని గెలుపు ఓటములు తేడా స్వల్ప మెజార్టీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తుండటంతో పందేలు మాటలకే తప్ప చేతుల్లో కనిపించడం లేదు. టిడిపి గాలి బలంగా వీచినా 1983 -85 లోను 94 లోను ఈ నియోజకవర్గంలో విజేతల ఆధిక్యత తక్కువే. గత శాసనసభ ఎన్నికల్లో మాత్రం వైసిపి అభ్యర్థి దాదాపు 15 వేల ఆధిక్యత తెచ్చుకున్నారు. నియోజకవర్గ చరిత్రలో ఇదే అత్యధిక ఆధిక్యతగా నిలిచింది. .

ట్రైనింగ్ క్లాసులు విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆత్మకూరులో 22, 23 తేదీల్లో జరిగే సిఐటియు ట్రైనింగ్ క్లాసులను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పి వి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక వర్షంపల్లి సుందరయ్య భవనంలో ఆయన సిఐటియు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైనింగ్ క్లాసులు 22, 23వ తేదీలో ఆత్మకూరులో జరుగును శాఖ అధ్యక్ష కార్యదర్శులు తప్పక హాజరుకావాలన్నారు. ఈ విధంగా మండల కమిటీలో కూడా తీర్మానం చేయాలన్నారు. కార్మిక లోకం సంవత్సరం చందా వంద రూపాయలు శాఖలో ఎంత మంది తీసుకుంటారో వాళ్ళ పేర్లు తెలియపరచి 7వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. సభ్యత్వముల గురించి చర్చించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకలు


ప్రజాశక్తి మర్రిపాడు



మండలంలోని చుంచులూరు గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను శనివారం గ్రామస్తులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వివిధ రకాల అభిషేకాలు, పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుంచులూరు, పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాదాలు స్వీకరించారు. పూజా కార్యక్రమాలకు ఉభయకర్తలుగా జొన్నా సత్యనారాయణ కుటుంబ సభ్యులు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమ ఉభయకర్తలుగా దువ్వూరు జయదేవ్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. మాజీ ఉపాధ్యాయులు వి రమణయ్య, రాజా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : పలు ప్రాంతాల్లో అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కుర్రపల్లి దుర్గంపల్లి వడ్లపల్లిలోని ఆంజనేయ స్వామి దేవస్థానం వెంకటంపేట తదితర ప్రాంతాలలో నిర్వాహకులు ఈ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మండల పరిధిలోని కుర్రపల్లి కాశీనాయన సెంటర్ ఎర్రబల్లిగడ్డ వద్ద వెలసిన అభయ ఆంజనేయ స్వామికి ఆయన జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారివారి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సకాలంలో పడి పంటలు బాగా పండే విధంగా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తులు వేకువజాము నుండే తరలి వచ్చి అభయాంజనేయ స్వామి ఆయన్ని సందర్శించారు. ఉదయం 6గంటల నుండి పంచామృత అభిషేకం, సహస్రనామ పూజలు ఆకుపూజ, వంట వీధి నుండి పవనముడిగారు శోభయాత్ర ఆలయం వరకు కొనసాగింది. అనంతరం శ్రీ అభయాంజనేయ స్వామి సమేత సువర్చలాదేవి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ఉభయకర్తలుగా దర్శకర వేటూరి సుధాకర్ రెడ్డి తీర్థ కుమారి దంపతులు, ఏటూరు అశోక్ రెడ్డి, శ్రీలేఖ దంపతులు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. సాయంత్రం 6.30 గంటల నుండి అభయాంజనేయ స్వామికి ఆకుపూజ నిర్వహించారు. రాత్రి 10 గంటలకు పండరి భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులను భజన ఆకట్టుకుంది. చిన్నపిల్లలతో భరతనాట్యం నిర్వహించారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని జంగాలదొరువు గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయం, సంగంలోని అభయాంజనేయ స్వామి ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముందుగా స్వామి వారిని పరిమళ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని వెంగళరావునగర్, ట్రంక్ రోడ్డులోని దక్షిణంపేట రామాలయాల్లో శనివారం జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో కావలి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. వెంగళరావు నగర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆలా శ్రీని వాసులు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డిస్తూ భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కోవూరు : కోవూరులో వెలసిఉన్న శ్రీ వీరాంజనేయ దేవస్థానంలో శనివారం స్వామివారి హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రాత కాలమనే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు ఆధ్వర్యంలో 11 రకాల పండ్లరసాలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి హనుమత్ గాయత్రి హోమ కార్యక్రమాలను సాంప్రదాయంగా కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కలశ సంప్రోక్షణ ఊరేగింపు కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ది ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మారుతి నాగార్జున కోడలు సత్యవతిలు 300 వెండి డాలర్లను మూడు సంవత్సర లోపు చిన్నారులకు అందజేసేలా చర్యలు చేపట్టారు. అనంతరం స్వామివారికి గ్రామోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిత్వికులు సుబ్బయ్య స్వామి నందకుమార్ స్వామి జయప్రకాశ్ స్వామి, రాఘవాచార్యులు భక్తులు ఉన్నారు.

పూర్వ వైభవం నోచేదెన్నటికో..

- నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు దర్శనం

- శిథిలావస్థలో మహనీయుని భవనం

ప్రజాశక్తి-ఉదయగిరి

నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఉదయగిరిని పర్యటించి బస చేసి జిల్లాస్థాయి జెడ్‌పి సమావేశాన్ని నిర్వహించిన ఈ భవనంలో మంత్రి జనార్ధన్ మరి ఎందరికో సేద తీర్చుకునేందుకు వివిధ రకాల సమావేశాలకులతో ఒక వెలుగు వెలిగిన ఈ భవనం నేడు శిథిల వ్యవస్థకు చేరి దర్శనమిస్తుంది.



మాజీసిఎం ఎన్.టి.రామారావు బస చేసిన విశ్రాంతి భవనం



నిరుపయోగంగా పర్యాటక కేంద్ర భవనం

నిరుపయోగంగా పర్యాటక ప్రభుత్వ భవనాలు

పట్టణంలో ఆనకట్ట సమీపంలో నిర్మించిన ఈ పర్యాటక విశ్రాంతి భవనం శిథిలావస్థతో దర్శనమిస్తూ ఉంటుంది. 2010లో 10 లక్షల రూపాయల వ్యయంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన భవనం ప్రారంభానికి నోచుకోకుండానే నిరుపయోగంగా మారింది. మొట్టమొదటగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళల కోసం గండిపాలెం రోడ్డులోని మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణంలో ఉన్న పొదుపు సంఘాల భవనం ప్రభుత్వ హైస్కూల్ మైదానంలోని అదనపు గదులు నేడు నిరుపయోగంగా దర్శనమిస్తూ ఎవరు పట్టించుకోక పోవడంతో కొందరు ఆకతాయిలు భవనం అద్దాలు కిటికీలు తలుపులు, ధ్వంసం చేస్తూ అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయి. ఈ భవనాలన్నీ రోడ్డుకి అనుకొని ఉండడం కొసమెరుపు.

కూలేందుకు సిద్ధంగా ఉన్న అంబేద్కర్ భవనం

మహనీయుని జయంతులు, వర్ధంతులు జరుపుకుంటూ ఆయన భవన నిర్మాణాన్ని పట్టించుకోకపోవడంతో నేడు ఆ భవనం శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా దర్శనమిస్తుంది. ఎన్నోయేళ్ల క్రితం నిర్మించిన ఈ భవనాన్ని పాలకులు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో భవనం పెచ్చులూడి స్లాబు ఉరుస్తుండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.



కూలేందుకు సిద్ధంగా ఉన్న అంబేద్కర్ భవనం

కాకు వెంకటయ్య, రైతు సంఘం నాయకులు



ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలు వినియోగంలోకి తీసుకొచ్చి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన ఈ భవనాలను వాడుకలోకి తీసుకురావాలని అంధకారంలో దర్శనమిస్తున్న విశ్రాంతిభవనాన్ని పురవైభంలోకి తీసుకురావాలని కోరారు.



బెజవాడ బాల గురవయ్య, స్థానికులు

నియోజవర్గంలోనే మొదటిగా నిర్మితమైన ఈ భవనం ఎంతో ఘనచరిత్ర కలిగిన ఈ భవనాన్ని అధికారులు పాలకులు పట్టించుకుని నూతన భవనం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.



ఎంఇఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-అనంతసాగరం

అనంతసాగరం ఎంఇఒ-1గా ఎంవి జానకిరామ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. సంగం విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ అదనపు బాధ్యతగా అనంతసాగరం ఎంఇఒ-1గా డిప్యూటేషన్‌పై బాధ్యతలు చేపట్టారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంఇఒ-1కు సాదర స్వాగతం పలికారు. అనంతరం జానకిరామ్‌కు ఎంఆర్‌సి సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ, పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.

బ్యాంకుల్లో పింఛన్ నగదు జమ

ప్రజాశక్తి-కోవూరు

సామాజిక పింఛన్లు నగదు లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలో జమవుతుందని ఇఒపిఆర్‌డి డేవిడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని 16 గ్రామ సచివాలయ పరిధిలోనే జూన్ పింఛన్లు పంపిణీ చేయాల్సిన లబ్ధిదారులకు ఆధార్ నెంబర్ లింక్ అయినా బ్యాంకు ఖాతాల్లో పింఛన్ నగదు జమ అవుతుందన్నారు. బ్యాంకుల్లో టెక్నికల్ సమస్య ఉన్న మంచానికి పరిమిత మైన నడవలేని వారు వారందరికీ గ్రామ సచివాలయం సిబ్బంది ఇంటికి వెళ్లి పింఛన్ నాగదేవ పంపిణీ చేస్తారని తెలిపారు. బ్యాంకులో జమ కాని లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి ఇవ్వవలసిన పేర్లు ఫోన్ల ద్వారా వివరాలు అందజేయాలన్నారు.



శ్రీవారిని దర్శించుకున్న ఉదయగిరి టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్

శ్రీవారి సేవలో కాకర్ల సురేష్

ప్రజాశక్తి-ఉదయగిరి

తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వరస్వామిని ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ శనివారం దర్శించుకున్నారు. ప్రజాసేవకై ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేశానని, ఆశీర్వదించి ప్రజాక్షేత్రంలోకి పంపాలని స్వామివారిని వేడుకున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. స్వామివారిని దర్శించుకుని వారి సేవలో నిమగ్నమై స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, గూడూరు ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి పాశం సునీల్, ఎంఎల్‌సి బి.రాంభూపాల్ రెడ్డి ఇతర నేతలు పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏజెంట్లతో సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజకవర్గం పరిధిలోని అన్ని పార్టీల కౌంటింగ్ ఏజెంట్లతో శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్‌కుమార్, కావలి డిఎస్‌పి వెంకటరమణ వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఒ మాట్లాడుతూ కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. కౌంటింగ్ శిబిరాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు వహిస్తూ ఉదయం 6 గంటలకే కౌంటర్ శిబిరం వద్దకు చేరుకోవాలన్నారు. 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని ముందుగా తమ కార్యక్రమాలు ముగించుకొని సిద్ధంగా ఉండాలని ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం స్నాక్స్ అన్ని కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాట్లు చేసి ఉంటాయన్నారు. ఇప్పటికే 15మంది అభ్యర్థులకు గానూ కౌంటింగ్ ఏజెంట్లుగా 149మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అనంతరం కావలి డిఎస్‌పి మాట్లాడుతూ ఎన్నికల ఫలితం అనంతరం కూడా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ప్రతిఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే వారు మత్తు పానీయాలు, సిగరెట్లు, సెల్‌ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు వినియోగించరాదన్నారు. జాగ్రత్తగా ఉండి కౌంటింగ్ ఫలితాలు ఈసీ అధికారులు వెల్లడించేంత వరకు బయటకు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎన్నికల అనంతరం ర్యాలీలు రోడ్ షోలు నిషేధమని బాణాసంచారాలు పేల్చడం ఊరేగింపులు చేరాదన్నారు. అట్టి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉదయగిరి సిఐ గిరిబాబు, కలిగిరి సిఐ మహమ్మద్ సిరాజ్, తహశీల్దార్ నెహ్రూ బాబు, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, అన్ని పార్టీల నాయకులు, ఏజెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి రాజారమేష్‌ప్రేమ్‌కుమార్

విద్యుత్ షాక్‌తో గాయాలు

- సిపిఆర్ చేసి కాపాడిన ఎఎన్ఎమ్

ప్రజాశక్తి-కోవూరు

హైటెన్షన్ విద్యుత్వర్లు తగిలి దాదాపు ప్రాణంపోయే స్థితికి చేరుకున్న యువకుడిని సకాలంలో సిపిఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పించుకున్న సంఘటన కోవూరు మండలంలోని గంగవరం గ్రామం రామచంద్రా పురంలో చోటుచేసుకుంది. శుక్రవారం సాయంత్రం కోవూరు మండలంలోని గంగవరం గ్రామం రామచంద్రాపురం కాలనీకి చెందిన యేసోబు అనే యువకుడు తన ఇంటిపైకి చెత్తతీసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఇంటిపైనున్న హై టెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి తీవ్ర గాయాలపాలయ్యాడు. కోమాలోకి వెళ్లాడు. ఈ క్రమంలో అటువైపు వెళ్తున్న ఎఎన్ఎమ్ సర్వేపల్లి శ్యామల వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సిపిఆర్ చేసింది. స్థానిక యువకుల సహాయంతో సీపీఆర్ మారు చేయించి స్పృహలోకి తీసుకొచ్చింది. ఆటోలో కోవూరు ప్రభుత్వ వైద్యశాలకు పంపించింది. సకాలంలో ముందుకు వచ్చి యువకుడిని ప్రాణాపాయం నుంచి తప్పించిన ఎఎన్ఎమ్ శ్యామలను గ్రామస్థులు అభినందించారు. 108 రాక ఆలస్యమైంది. ఈ కాలనీలో హైటెన్షన్ విద్యుత్ వైర్లకింద ఎన్నో ఇళ్లు ఉన్నాయి. హైటెన్షన్ వైర్లను తొలగించాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.



గాయాలపాలైన బాధితుడు

సర్వసభ్య సమావేశానికి అధికారులు డుమ్మా..

ప్రజాశక్తి-అనంతసాగరం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సంపూర్ణమ్మ అధ్యక్షతన శనివారం జరిగినది. సభలో ప్రజాసమస్యల గురించి చర్చించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన ప్రజాప్రతినిధులు బాధ్యతారాహిత్యంగా సభకు డుమ్మా కొట్టడం విశేషం. మండలఅభివృద్ధి అధికారి తాజ్‌మస్సుర్ మాట్లాడుతూ పెన్షన్‌దారులకు మే పెన్షన్ ప్రస్తుతం ఇవ్వబోతున్న జూన్‌లో రెండు పద్ధతుల్లో ఇవ్వడం జరుగుతుందని సూచించారు. వికలాంగులు, వయోవృద్ధులు, ఆరోగ్యం క్షీణించి మంచానబారిన పడినవారికి ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బంది పెన్షన్లు అందజేస్తారని, మిగిలిన వారికి సంబంధిత అకౌంట్‌లో జమ చేస్తారని వాటి వివరాలు ఆయా సచివాలయాల్లో పొందుపరిచి ఉన్నారని పెన్షన్‌దారులకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆయా సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బందిని తగు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, తదుపరి సర్వసభ్య సమావేశానికి మండల అధికారులు అందరితోపాటు, మండలం ప్రజా ప్రతినిధులు హాజరయ్యేట్లుగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రయివేటు వైద్యశాలల్లో రూ.5వేలతో చేసే 'ట్రూ నాట్' పరీక్షలు స్థానిక మండల ప్రాథమిక వైద్యశాలలో ఉచితంగా పరీక్షలు చేస్తారని, టిబికి సంబంధించి వైరస్ లోడ్ పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు అవగాహన కల్పించాలని వైద్యులు డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి కోరారు. పలుశాఖల అధికారులు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపిటిసిల పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ తాజ్‌మస్సుర్



మాట్లాడుతున్న గండికోట సుధీర్

తరగని వనరులు 'తల్లిదండ్రులు'

ప్రజాశక్తి-కోవూరు

అమ్మానాన్నలు పిల్లలకు జీవితకాల సంతోషాన్నిచ్చే తరగని వనరులు అని, వారి రుణాన్ని ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేమని జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే, నాన్న జీవితాన్ని పిల్లలకు ఇస్తారని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలు, ఉన్నతమైన వ్యక్తిత్వం, క్రమశిక్షణ తల్లిదండ్రుల నుండే పిల్లలు నేర్చుకుంటారన్నారు. సమాజ సేవ, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, చక్కటి బాంధవ్యాలు కలిగి ఉండడం నేటి ఆధునిక కాలంలో పిల్లలకు నేర్పాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కె.మంజులత, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఎంఎస్ఆర్'లో క్యాంపస్ ఇంటర్వ్యూలు

- ఫస్ట్ సోర్స్ కంపెనీకి 52మంది విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం ఫస్ట్‌సోర్స్ కంపెనీ క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహించింది. ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వేదికగా ఉన్న ఫస్ట్‌సోర్స్ కంపెనీ నిర్వహించిన ఈ ప్లేస్‌మెంట్స్‌లో 52మంది ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించాలనే ఉద్దేశంతో కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం 192మంది విద్యార్థులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారని, వివిధ రౌండ్లు నిర్వహించిన అనంతరం కంపెనీ ప్రతినిధులు 52మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. 52మంది విద్యార్థులు ఎంపికవడం ఆనందంగా ఉందన్నారు. ఎంపికైన వారు కస్టమర్ సోర్స్ అసోసియేట్‌గా పనిచేయ వలసి ఉంటుందని, వార్షిక వేతనం రూ.3లక్షలుగా ఉంటుందని తెలిపారు. ఇప్పుడు ఎంపిక కాని వారికి జూన్ 3వ తేదీ సోమవారం బెంగుళూరు వేదికగా ఉన్న రైనెక్స్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ వారు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్ సుమిత్ కుమార్, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..


- కమిషనర్ షేక్ ఫజులుల్లా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పర్యావరణాన్ని పరిరక్షించేది ఒక చెట్టు మాత్రమేనని వాటిని పెంచి పోషించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజలుల్లా పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో అభ్యుదయ మహిళా మండలి అధ్యక్షురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. కమిషనర్ నేతృత్వంలో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు వాటిని సంరక్షణకు ప్రజల్లో అవగాహన కల్పించడం మంచి పరిణామన్నారు. గత ఏడాది పోలిస్తే ఉన్న విషయం గమనించి తప్పనిసరిగా ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. పెరిగిన వాతావరణంలో వేడి మానవ తప్పిదమేనని ప్లాస్టిక్ నిషేధించడం అదే సమయంలో చెట్లను కొట్టివేయడం అధికంగా మొక్కలు నాటకపోవడం కారణాల వల్లే వాతావరణం దెబ్బతినేలా చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్క నాటాలని ఆయన వారికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ ఖాసిం, ఎఇలు జై ప్రసాద్, వరలక్ష్మి, మెప్మా సిబ్బంది మాధవి, తేజ, ప్రశాంతి, మున్సిపల్ సిబ్బంది సుభాన్, రఫీ, నాయక్, శ్రీనివాసులు తదితరులున్నారు.



మొక్కను నాటుతున్న మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా



భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం నివాసులు, శ్రీనివాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.కోటేశ్వరరావు వారి తండ్రి కారసాల.రఘయ్య జ్ఞాపకార్థంగా శనివారం సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా బుడంగుంట కాలనీలో పేదలకు ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేయించారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాత కె.కోటేశ్వరరావుకు సంయుక్త సేవాసంస్థ ద్వారా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామన్నారు.